సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

కొడుకు పెండ్లికి రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి శుభలేక అందజేస్తున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటర్‌రెడ్డి

గోల్నాక, మార్చి 13: బాగ్‌అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డి కొడుకు పరేన్ సాయిరెడ్డి వివాహం ఈ నెల 12న నిశ్చయమైంది. ఆదివారం సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కార్పొరేటర్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి తమ కుమారుడి వివాహానికి హాజరు కావాలని సీఎంకు ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు.

చలివేంద్రాలు ప్రారంభం

అబిడ్స్ మార్చి 16: వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి సేవాభావం చాటడం హర్షణీయమని కార్వాన్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అమరసింగ్ అన్నారు. ఆదివారం జియాగూడ మెయిన్ రోడ్డు, ఇందిరనగర్ నల్లపోచమ్మ దేవాలయం చౌరస్తా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కూడలి, మరిగిమాత దేవాలయం , శివాజీ చౌక్ వద్ద దివంగత సంఘ సేవకుడు ఆడాల చంద్రమోహన్ జ్ఞాపకార్థం అయన కుమారుడు జియాగూడ డివిజన్ బీజేపీ కార్యదర్శి ఆడాల ప్రణయ్ కుమార్, నాయకుడు ఆడాల హరీశ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన చలివేంద్రాలకు అయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అమర్ సింగ్ మాట్లాడుతూ.. పార్టీ నాయకులు ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు సమాజ సేవా కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గోల్కొండ జిల్లా ఎస్‌సీ మోర్చా కోశాధికారి ఆర్. ప్రేమ్ కుమార్, కార్వాన్ అసెంబ్లీ కో కన్వీనర్ శివకుమార్‌యాదవ్, అధ్యక్షుడు జగదీశ్‌యాదవ్, సీనియర్ నాయకులు దర్పల్లి నర్సింహ, ముచ్చింతల సత్యనారాయణ, జగన్నాతప్ప, బీసీ మోర్చా అధ్యక్షులు జిల్లెల్ల వెంకటేశ్‌యాదవ్, భాస్కర్‌గుప్తా, నరేశ్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఠాగూర్ అమర్ సింగ్

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల ఐక్యతకు కృషి

● ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న అధ్యక్షుడు వేములవాడ మధన్‌మోహన్, ప్రధాన కార్యదర్శి కృష్ణామాచార్యులు, వెంకటచారి

రవీంద్రభారతి, మార్చి16: విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మల ఐక్యత కోసం కృషిచేస్తానని, జాతి ఎదుర్కొంటున్న సమస్యలపై రాజకీయంగా నిలబడుతానని నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన దాసోజు శ్రవణ్‌కుమార్ అన్నారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని, అప్పుడే సమాజంలో రాజకీంగా నిలదొక్కుకోగలుతామని అన్నారు. రాజ్యాధికార దిశగా అందరూ కృషి చేయాలన్నారు. ఆదివారం ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు దాసోజు శ్రవణ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ల మాతృ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మధన్‌మోహన్, గౌరవ అధ్యక్షుడు లాలు కోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి చొల్లెటి కృష్ణామాచార్యులు కోశాధికారి రాగిఫణి రవీంద్రాచారి లు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్‌ను ఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సంఘీయుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ప్రతి సంఘీయుడు తమ పేరు చివరన విశ్వకర్మగా రాసుకోవాలని, అదే విధంగా పిలుపించుకోవాలని రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ జాతీయులకు వారు విజ్ఞప్తి చేశారు. విశ్వకర్మ జాతీయులు ఇప్పటి వరకు రాజకీయంగా జనాభా దామాషా ప్రకారం చాలా తక్కువగా ఉన్నారని, ఇప్పటికైనా ప్రభుత్వాలు, పాలకులు మేల్కొని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు చట్టసభలో అన్ని రాజకీయ పార్టీలు సరైన ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. జాతి సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పులిగిళ్ల శ్రీనివాసాచారి, కొలిమి బ్రహ్మాచారి, శశిధర్, పబ్బోజు భిక్షపతి, పర్వతం శ్రీనివాసాచారి, వేములవాడ మహాత్మ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

మున్సిపల్ కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, మార్చి 16 : స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. అదివారం డివిజన్ లోని మున్సిపల్ కాలనీలో ఆయన పాదయాత్ర నిర్వహించి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగు నీటి సరఫరాలో లో ప్రెషర్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తేగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఉద్యోగుల వేతన సవరణ సంఘం ఇచ్చిన నివేదికను వెంటనే అమలు చేయాలి

● తెలంగాణ ఉద్యోగుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ చైర్మన్ ఎ. పద్మాచారి

డైరీని ఆవిష్కరిస్తున్న తెలంగాణ ఉద్యోగుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ చైర్మన్ ఎ.పద్మాచారి

రవీంద్రభారతి,మార్చి16: ఉద్యోగుల వేతన సవరణ సంఘం 2023లో ఇచ్చిన నివేదికను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ చైర్మన్ ఎ.పద్మాచారి అన్నారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 డైరీని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మాచారి మాట్లాడుతూ.. ఉద్యోగులు, పింఛన్‌దారులకు రావాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలన్నారు. జీవో 317ను రద్దు చేసి రాష్ట్రపతి ఉత్తర్వులను పునఃసమీక్షించాలని కోరారు. నిర్ణయం వెలువడే వరకు పాత 10 జిల్లాలను నోడల్ జిల్లాలుగా కొనసాగించాలని అన్నారు. సాధారణ బదిలీ షెడ్యూలును విడుదల, ఒక్క దగ్గర పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలలో క్యాడర్ స్ట్రెన్త్‌ను ప్రకటించి అందుకు అనుగుణంగా ఖాళీలను భర్తీచేయాలన్నారు. ఉద్యోగుల స్టాండింగ్ కమిటీని పునరుద్ధరించి అన్ని ఉద్యోగ సంఘాలను ఆహ్వానించి, చర్చలు జరిపి, ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య సహృద్భావ వాతావరణాన్ని కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఆదాయ పన్ను నుంచి రూ.20,00,00వరకు ఉప శమనం కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌జర్నలిస్టు పాశం యాదగిరి, తెలంగాణ ఉద్యోగుల సంగం ప్రధాన కార్యదర్శి సీహెచ్ హరీశ్‌కుమార్‌రెడ్డి, కృష్ణమూర్తి, డా.కృష్ణారావు,మహిళానేత గంగాపురం పద్మ, పవన్ కుమార్‌గౌడ్, డా.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కవులకు ఆత్మీయ సత్కారం

కుసుమ ధర్మన్న స్మారక జాతీయ జీవన సాఫల్య పురస్కారాన్ని గోరెటి వెంకన్నకు ప్రదానం చేసి సత్కరిస్తున్న ఏనుగు నరసింహారెడ్డి, పి.బడేసాబ్

రవీంద్రభారతి, మార్చి 16 : కుసుమ ధర్మన్న కళాపీఠం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కుసుమ ధర్మన్న జయంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కవులకు కుసుమ ధర్మన్న స్మారక జాతీయ జీవన సాఫల్య ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా సాహితివేత్త ఏనుగు నరసింహారెడ్డి, సీనియర్ పాత్రికేయుల కె.శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ తేజావత్ రాందాస్, సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. ఎన్. బాలాచారి, కవి రమాకృష్ణ చంద్రమౌళి, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, పీవీపీ అంజనికుమారి, వీడీ రాజ గోపాల్ తదితరులు విచ్చేసి కవులకు కుసుమ ధర్మన్న స్మారక జాతీయ జీవన సాఫల్యపురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. కుసుమ ధర్మన్న గొప్ప సాహితీవేత్తయే కాక సామాజిక వేత్త అని కొనియాడారు. కుసుమ ధర్మన్న పేరిట పురస్కారాలు ప్రదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు చైతన్య సమితి అధ్యక్షుడు పి. బడేసాబ్, వ్యవస్థాపకురాలు రాధాకుసుమ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు గౌరవించ బడిన చోటే సిరి సంపదలు

ధాత్రి అవార్డు గ్రహీతలతో పద్మశ్రీ ఉమామహేశ్వరి, లంక లక్ష్మీనారాయణ తదితరులు

రవీంద్రభారతి, మార్చి16: స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ సిరిసంపదలు విరాజిల్లుతాయని హరికథ పితామహురాలు పద్మశ్రీ ఉమామహేశ్వరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ 7వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశేష సేవలందించిన మహిళలకు ధాత్రి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం పూర్వ ప్రభుత్వ సలహాదారుడు డా. కేవీ రమణాచారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమామహేశ్వరి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ గత ఏడు సంవత్సరాల నుంచి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, కళలు, కళాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో సేవలందించిన వారిని గుర్తించి వారికి ప్రతిభా పురస్కారాలను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ధాత్రి పురస్కారాలతో పాటు పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, జీఆర్ ఆరాధన సంస్థ చైర్మన్ గుదిబండ వెంకట్‌రెడ్డి, సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి, రఘుశ్రీ, బుర్ర మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమతా కాలనీలో రేషన్ కిట్లు పంపిణీ

టోలిచౌకి సమతా కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ ముజీబ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పేదలకు రేషన్ కిట్లను అందించారు. సందర్భంగా మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో పేదలకు ఎన్నో ఏండ్ల నుంచి రేషన్ కిట్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు.

– మెహిదీపట్నం, మార్చి 16

కాచిగూడ రైల్వే స్టేషన్ లో మహిళ అదృశ్యం

బి.సుగుణమ్మ

కాచిగూడ, మార్చి 16 : కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఆదివారం ఓ మహిళ అదృశ్యమైంది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. జోగులాంబ జిల్లాకు చెందిన కృష్ణ, బి.సుగుణమ్మ(45)భార్యాభర్తలు. ఇద్దరు కలిసి హజ్రత్ నిజాముద్దీన్ రైల్లో కాచిగూడ రైల్వే స్టేషన్లో ఆదివారం దిగారు. రైల్వే స్టేషన్ లో నుంచి బయటికి వెళ్లే సమయంలో సుగుణమ్మ అదృశ్య మైంది. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించక పోవడంతో భర్త కృష్ణ కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. భర్త ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే సీఐ తెలిపారు.

కాంగ్రెస్ నేతల్లా ఓయూ అధికారుల తీరు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 16: కాంగ్రెస్ కండువా కప్పుకున్న కార్యకర్తల్లా ఓయూ అధికారుల పనితీరు ఉందని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ మెంబర్ హరిప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన ఓయూలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలకు వేదికైన ఓయూలో విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ ఉద్యమాలు చేస్తుంటే, ఆ సమస్యలను పరిష్కరించే సత్తాలేని అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తులుగా మారి ఓయూలో ధర్నాలు, నిరసనలు, ఉద్యమాలు చేపట్టొద్దని ఉత్తర్వులు జారీ చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఉత్తర్వుల పేరుతో ఏబీవీపీ నేతలు, విద్యార్థుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆ ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పెండింగ్ బిల్లులపై నేడు నిరాహార దీక్ష

చిక్కడపల్లి, మార్చి 16: నగరంలో వివిధ హాస్టళ్లలో పనిచేసే వారికి మాల్ ఏజెన్సీ నుంచి రావలసిన బిల్లు లు చెల్లించలేదని ఏజెన్సీ నిర్వాకుడు దోమల మల్లయ్య తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు వివరించారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు నాంపల్లిలోని హైదరాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, 8వ ఫ్లోర్‌లో నిరాహార దీక్ష కు దిగుతున్నట్లు పేర్కొన్నారు.

ఎవరీ చక్కనివాడు-శోభన్‌బాబు సినీ సుస్వరాలు

రవీంద్రభారతి, మార్చి16 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ఆర్ ఆర్ ఫౌండేషన్, సీల్‌వెల్ కార్పొరేషన్, శ్రుతిలయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 20 తేదీ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 10 వరకు రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో శోభన్‌బాబు స్మృతిలో ఎవరీ చక్కనివాడు శోభన్‌బాబు గీతాలు, సీల్‌వెల్ సినీ సుస్వరాలు –72 ప్రముఖ గాయకులచేత సినీస్వరాలు, ఉగాది విశిష్ట పురస్కార్కాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీల్‌వెల్ అధినేత బండారు సుబ్బారావు, శ్రుతిలయ ఆర్ట్స్ అకాడమీ సీఎండీ భొక్క భీమ్‌రెడ్డి, ప్రధాన కార్యాదర్శి గాయని ఆమని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. సభకు ముందు ఆమని గాయన బృందంచే సీల్‌వెల్ సినీసుస్వరాలు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

హైదరాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నిక

ఏకగ్రీవంగా ఎన్నికైన హైదరాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు

మెహిదీపట్నం, మార్చి 16 : హైదరాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడుగా వి. తాండవ కృష్ణ, పాట్రన్ గా కే వెంకటేశ్ గౌడ్, అధ్యక్షుడుగా టి.మహేశ్వర రావు, ఉపాధ్యక్షుడుగా ప్రభాకర్ రెడ్డి, దీపక్, మల్లికార్జున్ రావు, కృష్ణప్రియ, ప్రధాన కార్యదర్శిగా మాదిరెడ్డి శ్రీనివాస్, సంయుక్త కార్య దర్శులుగా ఎస్, ప్రకాశ్, శ్రీనివాస రావు, ఉమా శంకర్, జ్యోత్స్న, కార్యనిర్వాహక కార్యదర్శిగా జీడీఎన్వి ప్రసాద్, కోశాధికారిగా ఈ. గౌరీ శంకర్, కార్యవర్గ సభ్యులుగా రత్నకుమార్, సిహెచ్ మాధవి, వై. జగన్నాథ్ మూర్తి, ఖాజా అహ్మద్ మోహినుద్దీన్, సలహాదారుగా చంద్రమౌళి ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా మధుసూదన్ రాజు, ఎన్నికల పర్యవేక్షకులుగా రవీంద్ర వర్మ వ్యవహరించారు.

పద్మానగర్‌లో సమస్యలు పరిష్కరించండి

పద్మానగర్ వాసులతో ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్

మెహిదీపట్నం, మార్చి 16 : ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దీన్ అన్నారు. ఆదివారం లంగర్‌హౌస్ డివిజన్ పద్మా నగర్ కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి బస్తీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి కృషి చేస్తానన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి..

ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఆదివారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ ఎంపీ అసదుద్దీన్ వయసుని కలిసి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు.

ఇఫ్తార్ విందు

నాంపల్లి నియోజకవర్గం అహ్మద్ నగర్ డివిజన్ సయ్యద్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మహమ్మద్ మాజీద్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉపవాస దీక్షను విరమించి అందరూ నెల మొత్తం ఉపవాసం ఉండాలని అన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 16

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



సీసీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేతో పాటు బోర్డు నామినేటెడ్ సభ్యురాలు

బొల్లారం, మార్చి 16: కంటోన్మెంట్ రెండో వార్డు అర్జున్‌నగర్ బస్తీ బీరప్ప, హనుమాన్ ఆలయ వీధిలో బోర్డు నిధులు రూ.75 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ముఖ్యఅతిథులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్, మాజీ ఉపాధ్యక్షుడు సదా కేశవరెడ్డి, బస్తీ వాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య రసాభాస జరిగింది. తమను అవమానించేలా బీజేపీ కార్యకర్తలు ప్రవర్తించారని అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ వచ్చి చాలాసేపు అయినా ఎంపీ రాకపోవడంతో కార్యక్రమాన్ని ప్రారంభించలేదు. ఎంపీ రాజేందర్ ఎమ్మెల్యేను కాస్త ఓపిక పట్టాలని సమాధానం ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

ఉద్యమకారుల అంశంపై అసెంబ్లీలో చర్చించాలి

సికింద్రాబాద్, మార్చి16: ఉద్యమకారుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లురి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ మంజూరు చేస్తామని హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కానీ నేటి వరకు ప్రారంభించలేదని, అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారుల హామీల అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం నుంచి అమలు కోసం స్పష్టమైన ప్రకటన ముఖ్యమంత్రి ప్రకటించే విధంగా కృషి చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మారావును టకారబస్తీలోని వారి నివాసంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ దయానంద్, సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఆర్కే భూపాల్, గ్రేటర్ సభ్యులు జగన్ యాదవ్, 1969 ఉద్యమకారుడు శివకుమార్, స్థానిక ఉద్యమకారులు గౌడ్ శ్రీను, టీవీ శ్రీను, లాల, లలిత, పోచమ్మ, జాన్సమ్మ తదితరులు పాల్గొన్నారు..

పనులకు నిధులు లేవనడం సిగ్గుచేటు

చాచా నెహ్రూనగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ హేమలత

బన్సీలాల్ పేట్, మార్చి 16: ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేయాలంటే ప్రభుత్వం నుంచి సహకారం లభించడం లేదని, నిధులు లేవంటూ కుంటి సాకులు చెపుతూ కాలయాపన చేస్తున్నారని కార్పొరేటర్ కే హేమలత ఆరోపించారు. ఆదివారం చాచా నెహ్రూ నగర్ లో బస్తీ సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ తాము బస్తీల్లో ప్రజలను కలవడానికి వెళ్ళిన సందర్భాల్లో రోడ్లు, తాగునీరు, కొత్త డ్రైనేజీ లైన్ లు, వీధి దీపాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం లాంటి సమస్యలు చెబుతుంటారని, వాటిని పూర్తి చేయాలంటే నిధులు అవసరం అవుతాయని అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ద్వారా ప్రతిపాదనలు తయారు చేసి పంపిస్తే నిధులు లేవంటూ పనులు ప్రారంభించడం లేదని ఆమె అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అనేక అభివృద్ధి పనులు వెంటవెంటనే జరిగాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవంటూ చెప్పడం సిగ్గుచేటని ఆమె అన్నారు. ప్రజలు అధికారం కట్టబెట్టింది ఇందుకేనా అని ప్రశ్నించారు. కార్పొరేటర్ గా తాను గత తొమ్మిది ఏండ్లుగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, పరిష్కార చర్యలు చేపడుతున్నానని హేమలత అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కే లక్ష్మీపతి, ఫహీం, జావేద్, నర్సింగ్‌రావు, వెంకటేశ్, మాధవి, విజయ్‌పాల్, రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉత్తమ సేవలందించడం అభినందనీయం

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించడం అభినందనీయమని గోల్కొండ మైత్రి పీస్ కమిటీ చైర్మన్, సంఘ సేవకుడు సిరుగుమల్ల రాజు వస్తాద్ అన్నారు. ఆదివారం గోల్కొండ పోలీస్ స్టేషన్ సంఘ సేవకులు గులాం మొయిన్‌ఉద్దీన్ పాషా ను గోల్కొండ మైత్రి పీస్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. రంజాన్ మాసంలో ప్రజలకు ఆయన అందిస్తున్న సేవలు గాను సన్మానించినట్లు ఈ సందర్భంగా రాజు వస్తాద్ తెలిపారు.

– మెహిదీపట్నం, మార్చి 16